క్లుప్తంగా

జాగ్రత్తలతో అగ్నిప్రమాదాల నివారణ



అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి

అనపర్తి: ముందస్తు జాగ్రత్తలతో అగ్నిప్రమాదాలు నివారించవచ్చని అనపర్తి అగ్నిమాపక అధికారి జె.శ్రీనివాసరెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం స్థానిక గృహ సముదాయాల్లో మహిళలకు అగ్నిప్రమాదాలు, నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవించినపుడు మంటలు చెలరేగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలను మహిళలకు వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.లక్ష నగదు స్వాధీనం



రామేశంపేట చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం చేసుకుంటున్న ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది

రంగంపేట: మండలంలోని రామేశ్వరంపేటలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద మంగళవారం ఉదయం చేపట్టిన వాహనాల తనిఖీల్లో ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.లక్ష స్వాధీనం చేసుకున్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం మెజిస్ట్రేట్ పి.వెంకటరత్నం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సూరంపాలెం ఆదిత్య కళాశాల నుంచి రాజమహేంద్రవరం వెళుతున్న కారులో రూ.లక్ష నగదును స్వాధీనం చేసుకుని స్థానిక ఎస్‌ఐ విజయ్‌కుమార్‌కు అప్పగించామన్నారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ కె.వీర్రాజు, ఎస్ఈబీ కానిస్టేబుల్ కె.ఆదినారాయణ, ఎఫ్‌బీఓ జి.వెంకటలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది జీవీఎస్ఎస్ రెడ్డి, వీఆర్ఓ దొరబాబు పాల్గొన్నారు.


50 మంది రక్తదానం



శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకుడు

బిక్కవోలు: మండలంలోని కొంకుదురు గ్రామంలో పూర్ణ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని కాకినాడ సిద్ధార్థ వలంటరీ బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ దేవాదుల అనిల్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ఎవరికైనా రక్తం అవసరమైతే తమ ఫౌండేషన్‌కి ఫోన్ చేస్తే తప్పకుండా అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలోని ఫౌండేషన్ కోఫౌండర్ సత్తి శివరామారెడ్డి, సత్యనారాయణ, కుర్రా దుర్గా చందు ప్రసాద్, చింతపల్లి నాగ దుర్గాప్రసాద్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.


457 మందికి వైద్యసేవలు



శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది

సీతానగరం: గ్రామంలోని సచివాలయం -2 పరిధిలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 457 మందికి వైద్య సేవలు అందించారు. డాక్టర్లు కె.రఘు, జి.సాయిశ్రీ,, ఎస్.రాజు, కె.సత్యప్రసాద్‌లు వైద్య పరీక్షలు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న ఇద్దరిని గుర్తించి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. సీహెచ్‌వో పి.వెంకటరత్నం, ఎంపీహెచ్ఈవో వైఎస్ రాయుడు, ఎంపీహెచ్ఎస్‌లు కె.సుధాకర్, జి.దైవకృప, పంచాయతీ కార్యదర్శి ఎస్‌వీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా కందుకూరి వీరేశలింగం జయంతి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చిట్టిబాబు

సీతానగరం: యుగపురుషుడు, సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని మంగళవారం సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టిబాబు మాట్లాడుతూ ఆనాటి సమాజంలో నెలకొన్న మూఢ నమ్మకాలను కందుకూరి వ్యతిరేకించారన్నారు. తన రచనలు, నాటకాల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారన్నారు. తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎం.సుధామయి మాట్లాడుతూ వీరేశలింగం పంతులు తన జీవితాన్నంతా సమాజ సేవకే అంకితం చేశారని కొనియాడారు. చరిత్ర అధ్యాపకుడు ఫణీంద్ర కుమార్ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హరేరామ్‌కృష్ణ, షేక్ మదీనా, డాక్టర్ మాధవ్, అజయ్ కుమార్, వాణి, మీనాక్షి, రాజశేఖర్, మనోహరి పాల్గొన్నారు.

ఎన్ని కూటములు వచ్చినా మళ్లీ జగనే సీఎం



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని చంద్రేడు గ్రామస్తులను కోరుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డికి పూలజల్లులతో స్వాగతం పలుకుతున్న అభిమానులు

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- చంద్రేడులో ఇంటింటా ఎన్నికల ప్రచారం

రంగంపేట: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జతకట్టి వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని, ప్రజలందరూ ఇదే కోరుకుంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చంద్రేడు గ్రామంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా తమ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డికి ప్రజలు పూల జల్లులు, మంగళ హారతులతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల కష్టాలు, కన్నీళ్లు కళ్లారా చూసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాటిని తీర్చేందుకు నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంటి ముంగిటకే అందజేశారన్నారు. సంక్షేమ పథకాల అమలులో కులమతాలు, పార్టీలు అనే వివక్ష లేకుండా అర్హులందరికీ అందించారని చెప్పారు. ప్రతి నెలా 1వ తేదీ తెల్లవారుజామునే తలుపు తట్టి అవ్వాతాతలకు, దివ్యాంగులకు పింఛన్ ఇచ్చామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులకు, నాయకులకు మాత్రమే లబ్ధి జరిగేదన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేటు పాఠశాలలకు దీటుగా తయారు చేశామన్నారు. కార్మికులు, కర్షకులు, రైతులు, విద్యార్థులు, యువత ఇలా ప్రతి వర్గానికి మేలు చేసిన జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, సర్పంచ్ జాస్తి వెంకట పద్మావతి సత్తిబాబు, ఎంపీటీసీ కంటిపూడి శేషారత్నం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు, జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, రాష్ట్ర రైతు, చేనేత విభాగాల కార్యదర్శులు రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, పాలాటి నాగేశ్వరరావు, అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ మాచిన గోవిందరాజు, సొసైటీ చైర్మన్ పోతుల బులివీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

మెట్టప్రాంతంలో విద్యుత్ సదుపాయం



కణుపూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

- రెండు పంటలకూ పుష్కలంగా నీరు
- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- జోరుగా ఎన్నికల ప్రచారం

మధురపూడి: మెట్ట ప్రాంతమైన నియోజకవర్గంలో రెండు పంటలూ పుష్కలంగా పండటానికి సాగునీరందించే లక్ష్యంతో విద్యుత్ సదుపాయాన్ని కల్పించడం సంతృప్తికరంగా ఉందని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండ మండలం రాజవరం, కణుపూరు, నర్సాపురం, జంబూపట్నం, దోసకాయలపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయానికి విద్యుత్ సక్రమంగా సరఫరా చేస్తున్నామన్నారు. జగనన్న పాలనపై ప్రజాస్పందన చాలా బాగుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. నర్సాపురంలో దివ్యాంగురాలు నీలపాల అలివేలు మంగతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు, పింఛను అందుతున్న తీరుపై ఆరా తీశారు.

వైఎస్సార్ సీపీలో 20 కుటుంబాల చేరిక

కణుపూరు గ్రామంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 20 కుటుంబాలు మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీ నేత కల్యాణం రాంబాబు ఆధ్వర్యంలో చేరిన వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే రాజా ఆహ్వానించారు. కార్యక్రమంలో కోరుకొండ జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ నక్కా రాంబాబు, పార్టీ సీనియర్ నేత తిరుమలనాథుని సత్యనారాయణ, మండల కన్వీనర్లు అడపా కనకరాజు, గణేశుల పోసియ్య, సర్పంచుల సమాఖ్య మండలాధ్యక్షుడు కడియాల పాపారావు, పార్టీ మాజీ కన్వీనర్ ఉల్లి బుజ్జిబాబు, వ్యవసాయ సలహామండలి జిల్లా సభ్యుడు కంటే వినయ్ తేజ, వైఎస్సార్ సీపీ నాయకుడు కల్యాణం రాంబాబు పాల్గొన్నారు.

ప్రజారంజక పాలన జగన్‌తోనే సాధ్యం



ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి



కొంకుదురులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి

- ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి
- కొంకుదురులో ఎన్నికల ప్రచారం

బిక్కవోలు: రాష్ట్రంలో నిరుపేదలకు మేలు చేస్తూ ప్రజారంజక పాలన సాగించడం సీఎం జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి అన్నారు. మండలంలోని కొంకుదురు గ్రామంలో మంగళవారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు గడప గడపలో ఆమెకు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో అందించిన పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు రాలేదని నిరంతరం ప్రజల మధ్యే ఉంటున్నామన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో ప్రజలందరికీ మంచి జరిగి ఉంటే ఓటేయండని, లేకుంటే వద్దని చెప్పే దమ్మున్న నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎంతో మంది పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి వారి సొంతింటి కల నెరవేర్చారన్నారు. పేదల ఇంటి వద్దకే వైద్యులను పంపించి వైద్యం అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తన భర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డిని, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి, జెడ్పీటీసీ సభ్యురాలు రొంగల పద్మావతి, సర్పంచ్ సత్తి వీరమణి, కుతుకులూరు సర్పంచ్ గొర్రెల హేమతులసి, సొసైటీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి రాజా, ఎంపీటీసీలు కొంకుదురు పీవీ, నల్లమిల్లి అమ్మిరెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, ఎస్‌పీ సూర్యనారాయణరెడ్డి, చిన్నం శ్రీనివాస్‌రెడ్డి, నేకూరి రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలి



విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఎమ్మెల్యేను సత్కరిస్తున్న జి.మామిడాడ గ్రామస్తులు

పెదపూడి: గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి దాతలు, భక్తులు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి కోరారు. జి.మామిడాడ గ్రామంలోని పల్లీపేటలో నూతనంగా పునర్నిర్మించిన రామాలయంలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయ విఘ్నేశ్వర సరస్వతీ దేవిల విగ్రహాలను సోమవారం ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి కార్యక్రమానికి హాజరై స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం గ్రామ పెద్దలు ఎమ్మెల్యేను పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, సర్పంచ్ లంక మున్ని, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కర్రి శ్రీవెంకటరెడ్డి, ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి, ద్వారంపూడి ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, మండ రాజారెడ్డి, కోనాల శ్రీనివాసురెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం

- ఎమ్మెల్యే రాజా సతీమణి డాక్టర్ రాజశ్రీ
- మిర్తిపాడులో ఎన్నికల ప్రచారం



మిర్తిపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ రాజశ్రీ

సీతానగరం: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి డాక్టర్ జక్కంపూడి రాజశ్రీ అన్నారు. మంగళవారం మండలంలోని మిర్తిపాడులో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి ఓట్లు అభ్యర్థించారు. ఎంపీగా గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యేగా జక్కంపూడి రాజాలను గెలిపించాలని కోరారు. మిర్తిపాడులో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే రాజా అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దానిలో భాగంగా రూ 4.40 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సంక్షేమ పాలన కోసం మరోమారు వైఎస్సార్ సీపీని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, ఎంపీటీసీ మాకిరెడ్డి దేవి, పార్టీ నాయకులు ఏక రాజు, మాకిరెడ్డి సాయి కళ్యాణ్, జొన్నలగడ్డ సత్యనారాయణ, పోతిరెడ్డి వినాయక రావు, అల్లు నాయుడు, నడిపల్లి కృష్ణ, గోసాల మహేష్, డొక్కా నాగేశ్వరరావు, ఒరిగేటి గంగరాజు, సప్పా రాజు, నల్లా శ్రీను, వైస్ ఎంపీపీ ముదునూరి సురేష్ రాజు, అంబటి రాజు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండి



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: సంక్షేమ పథకాల అమలు ద్వారా ఇంటింటికీ మేలు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలిచి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక కొప్పసాని చెరువు వద్ద శ్రీకనకదుర్గ రజక సంఘం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్తు వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని అన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా సేవలందించానని చెప్పుకునే చంద్రబాబు తన పదవీ కాలంలో రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న ప్రస్తుత తరుణంలో టీడీపీ నేతలు కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తూ సుపరిపాలన సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంనూరి సూర్యనారాయణ, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చిర్ల వీర్రాఘవరెడ్డి, ఎంపీటీసీలు బండారు శ్రీనివాసరావు, కొండేటి భీమేష్, మల్లిడి గోవిందరెడ్డి, పడాల శ్రీనివాసరెడ్డి, రంజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎండలతో అవస్థలు



నిర్మానుష్యంగా మారిన బూరుగుపూడిలో జాతీయ రహదారి

మధురపూడి: వేసవి ఎండలు తీవ్ర రూపం దాల్చాయి. ఉదయం 11 గంటల నుంచి సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. ఎండ కారణంగా మంగళవారం ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పనికి వెళ్లిన కూలీలు మధ్యాహ్నం ఇంటికి చేరుకోవడానికి అవస్థలు పడ్డారు. మధ్యాహ్న సమయంలో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి.

ఈ రోడ్డు.. రెండు జిల్లాలకు సరిహద్దు



రెండు జిల్లాలకు సరిహద్దుగా మారిన బాబా ఆలయం రోడ్డు

మధురపూడి: కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం గ్రామంలోని ఓ రోడ్డు రెండు జిల్లాలకు సరిహద్దుగా మారింది. దీనినే బాబా ఆలయం రోడ్డు అంటారు. ఈ రోడ్డుకు ఒకవైపు తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం గ్రామం ఉంది. మరోవైపు కాకినాడ జిల్లా గోకవరం మండలం వెంకటనగరం ఉంది. ఎప్పుడూ కలిసి మెలిసి జీవనం సాగించే ఇక్కడి ప్రజలు ఎన్నికలలో మాత్రం వేర్వేరు అభ్యర్థులకు ఓట్లు వేస్తారు. త్వరలో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో ఇక్కడ వేర్వేరు అభ్యర్థులు జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. గతంలో బొల్లెద్దుపాలెంలో వెంకటనగరం అంతర్భాగంగా ఉండేది. అనంతరం గోకవరం మండలానికి మారింది. బొల్లెద్దుపాలెం పంచాయతీలో 10 వార్డులు, 3,300 మంది జనాభా, 1,885 మంది ఓటర్లు ఉన్నారు.

రాములోరి పెళ్లికి సర్వం సిద్ధం

సీటీఆర్ఐ: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. క్రోధినామ సంవత్సర చైత్రమాస శుద్ధ నవమి బుధవారం స్వామివారి కల్యాణం జరగనుంది. స్థానిక సీతంపేటలోని వందేళ్ల చరిత్ర గల సీతారామాలయంలో సర్వం సిద్ధం చేశారు. జాంపేట పోలీసు క్వార్టర్స్‌లోని కోదండ రామాలయం, దేవీచౌక్‌లోని సీతారామ, లక్ష్మణ, హనుమ సమేత ఆలయంలో ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించనున్నారు. రామాలయాలతో పాటు ఆంజనేయ స్వామి ఆలయాల్లో కూడా శ్రీరామ నవమికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.